తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

**వరంగల్ - ఆదిలాబాద్**

హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

ఆదివారం
7 జూన్ 2026

పేజీలు - 8

# పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి

- **అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలు**
- **భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం**
- **వడ్డీ లేని రుణాలు, ఉపాధి అవకాశాలతో మహిళల స్వయం సమృద్ధి**
- **రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**ములుగు ప్రతినిధి, జూన్ 06(జనంసాక్షి) :** పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, అర్హులైన అందరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందిస్తున్నామని, భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తున్నామని, వడ్డీ లేని రుణాలు, ఉపాధి అవకాశాల ద్వారా మహిళలు స్వయం సమృద్ధి సాధిస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం బూర్గుపేట గ్రామంలోని ఆశ్రమ పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో బూర్గుపేట, లక్ష్మీపురం, చక్రవర్తిపల్లి, అడవి రంగాపూర్, మల్లయ్యపల్లి గ్రామాల ప్రజల నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం, భూ సమస్యల పరిష్కారం, మహిళల ఆర్థిక సాధికారత లక్ష్యంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. గతంలో రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అర్హత కలిగిన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కూడా విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా వెంకటాపూర్ మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టామని తెలిపారు. రామచంద్రాపురం ప్రాంతంలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సుమారు 10 వేల ఎకరాల భూములకు సంబంధించిన సర్వే ప్రక్రియ పూర్తయిందని, అర్హులైన రైతులకు త్వరలోనే పట్టాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. తిమ్మాపురం, పట్వారీపల్లె ప్రాంతాల భూ సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చామని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళా సంఘాలకు రూ 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా ఆదాయ వనరులు పెంపొందించే కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తున్నామని పేర్కొన్నారు. మహిళా సంఘాల బలోపేతానికి ప్రతి మండల సమాఖ్యకు బస్సులను అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామ స్థాయిలో మహిళలకు ఉపయోగపడే విధంగా వినియోగించుకోవచ్చని తెలిపారు. మహిళలే గ్రామాభివృద్ధికి ప్రధాన శక్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. ప్రజా దర్బార్‌లో అందిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, సామాజిక భద్రతా పెన్షన్లు, రేషన్ కార్డులు, విద్యుత్, తాగునీరు, ఉపాధి హామీ, అంగన్‌వాడీ సేవలు వంటి అంశాలకు మిగతా 8లో..



## బడిబాట కార్యక్రమంలో 10% లక్ష్యాన్ని మించి నమోదు పెంచాలి

- **ఏఐ ఆధారిత విద్య, సమ్మిళిత విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి**
- **జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, ఐఏఎస్**

**వరంగల్ బ్యూరో, జూన్ 06 (జనం సాక్షి) :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును గణనీయంగా పెంచేందుకు నిర్వహిస్తున్న "ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం - 2026-27" పై జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, ఐఏఎస్ శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పాఠశాలల, డిగ్రీ కాలేజీలలో ఇంటర్మీడియట్ కాలేజీలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు దశ నిర్దేశం చేసేందుకు విద్యా శాఖ అధికారులు ,ఇంటర్మీడియట్ ,డిగ్రీ కాలేజీల ప్రిన్సిపల్స్ లతో సమీక్ష సమావేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసి ప్రభుత్వం నిర్దేశించిన 10 శాతం లక్ష్యాన్ని మించి నమోదు పెంపు లక్ష్యాన్ని సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పాఠశాల స్థాయిలో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, ఇంటింటి ప్రచారం, తల్లిదండ్రులతో సమావేశాలు, పాఠశాలల ప్రత్యేకతల ప్రచారం వంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారంగా నిర్దేశించిన ప్రాథమిక పాఠశాలల్లో ప్రత్యేక దృష్టి సారించి నమోదు పెంపుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. మిగతా 8లో..

## ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి




- **జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్ బ్యూరో, జూన్06 (జనంసాక్షి) :** ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణపై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి అధికారులకు ఎస్ఐఆర్ ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పై సంబంధిత అధికారులు అందరికీ పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లకు తావు ఉండరాదని చెప్పారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను మొత్తం పారదర్శకంగా నిర్వహించి, నిజమైన ఏ ఒక్క ఓటరు కూడా తమ ఓటు హక్కు కోల్పోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, మిగిలి ఉన్న వారి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత ఆవేదనకు 'జనంసాక్షి' అండ..

- **దిగివచ్చిన విద్యుత్ శాఖాధికారులు!**



కుబీర్, జూన్ 06, (జనంసాక్షి): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న 'జనం సాక్షి' పత్రిక మరోసారి తన ప్రభావాన్ని చాటుకుంది. కుబీర్ మండల కేంద్రానికి చెందిన రైతు పడిపెల్లి లింగన్న ఎకరంన్నర పొలంలో ఆయనకు తెలియకుండానే విద్యుత్ స్తంభాలు పాతడం, తద్వారా ఆయన ఎదుర్కొంటున్న మానసిక, ఆర్థిక ఇబ్బందులపై ప్రచురితమైన కథనం అధికార యంత్రాంగంలో కదలిక తెచ్చింది. తన తోడబుట్టిన అన్న మరణ బాధలో ఉన్న లింగన్న అనుమతి లేకుండా, ఉన్నపళంగా పొలంలో చెట్టు నరికి స్తంభాలు వేయడంపై రైతు "నా ప్రాణం పోయినా సరే విద్యుత్ లైన్ వేయనివ్వను" అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ విషయాన్ని జనం సాక్షి సవివరంగా ప్రచురించడంతో ఉన్నతాధికారులు స్పందించారు. విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ తిలక్ శనివారం రైతు లింగన్న పంట పొలాన్ని సందర్శించారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించిన ఆయన, రైతుకు జరుగుతున్న ఇబ్బందిని గుర్తించారు. అభివృద్ధి పనులు చేపట్టినప్పుడు రైతులకు నష్టం కలగకుండా చూడాల్సిన బాధ్యత తమపై ఉందని ఆయన పేర్కొన్నారు. రైతుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగకుండా చూడాలని కుబీర్ ఏఈ కదం ఆదిత్యను డి.ఇ ఆదేశించారు. రైతు ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని, పనులు వేగవంతం చేస్తూనే నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగకుండా చూడాలని సూచించారు. అధికారులు స్వయంగా వచ్చి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతు లింగన్న ఊపిరి పీల్చుకున్నారు. తన ఆవేదనను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, తనకు అండగా నిలిచిన 'జనం సాక్షి' పత్రికకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పనులను వేగవంతం చేస్తూనే రైతులకు నష్టం కలగకుండా నాణ్యమైన విద్యుత్ అందించాలని ఉన్నతాధికారులు కింది స్థాయి సిబ్బందిని ఆదేశించడంతో స్థానిక రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది.



నా ప్రాణం పోయినా సరే..
నా పొలం నుండి విద్యుత్ లైన్ వేయనివ్వను

- కుబీర్ మండలం రైతు లింగన్న ఆవేదన..
- అన్యాయంగా ఎకరంన్నర చేలో స్తంభాలు పాతారని వాపోయిన అన్నదాత

కుబీర్, జూన్ 02 (జనంసాక్షి) : [illegible]

జనంసాక్షి

# ప్రతి విద్యార్థి కంప్యూటర్ నేర్చుకోవాలి

## స్టేషన్ ఘన్పూర్ ఏసీపీ ఆర్ బీమ్ శర్మ



**స్టేషన్ ఘన్పూర్, జూన్ 06 ( జనం సాక్షి ) :**ప్రతి విద్యార్థి చదువుతోపాటు తప్పనిసరిగా కంప్యూటర్ నేర్చుకోవాలని స్టేషన్ ఘన్పూర్ ఏసీపీ ఆర్ బీమ్ శర్మ అన్నారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి లో హాని కంప్యూటర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నీల రాకేష్ ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు హాని కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఏసీపీ భీమ్ శర్మ శనివారం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్ భీమా శర్మ విద్యార్థులకు, తల్లిదండ్రులకు వారి యొక్క అమూల్యమైన సూచనలను తెలియజే యడం జరిగింది. అనంతరం ఏసీపీ భీమా శర్మ కి హని కంప్యూటర్ ఎడ్యుకేషన్ తరపున డైరెక్టర్ నీల రాకేష్ జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనీ కంప్యూటర్ ఎడ్యుకేషన్ చైర్మన్ నీల వెంకటేశ్వర్లు , కంప్యూటర్ ట్రయినర్స్ సంధ్య, చందర్ ,ప్రముఖులు కట్ల సదానందం, మేక ల మల్లేశం , నీల సమ్మయ్య , బూర్ల ఉప్పలయ్య, విద్యార్థిని,విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# నైన్ పాకలో బడిబాట కార్యక్రమం



**చిట్యాల, జూన్ 06( జనం సాక్షి):**మండలంలోని నైన్ పాక గ్రామంలో ఉపాధి హామీ కూలీలు పనిచేసే ప్రదేశంలో గ్రామ సర్పంచ్ నక్క భాస్కర్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఆర్.ఊర్మిళ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.తిరుప తయ్య బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి బడి ఈడు పిల్లలందరూ కూడా ప్రభుత్వ బడిలో నమోదు కావాలని తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు కొత్తగా విద్యార్థులకు 21 వస్తువులతో కూడినటువంటి కిట్టును, బ్రేక్ ఫాస్ట్ ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు చేస్తుందని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల యొక్క పనితీరును, వసతులను తల్లిదండ్రులు అందరు కూడా పరిశీలించి సలహాలు సూచనలు ఇవ్వగలరని మీ పిల్లల భవిష్యత్తు కొరకు ఉపాధ్యా యులందరము కూడా కష్టపడతామని ఈ సందర్భంగా కోరడమైనది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డి రాములు , వార్డ్ మెంబర్స్,ఉపాధ్యాయులు కే.ప్రవీణ్ కుమార్,ప్రసాద్, సిఆర్పి తిరుపతి, యువజన సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# పాఠ్య పుస్తకాలను పంపిణి చేస్తున్న ఎంఈఓ

## ఆడెపు సుజాత



**గూడూరు,జూన్06(జనంసాక్షి):**2026-27విద్యా సంవత్సరానికి విద్యార్థులు చదువుకునేందుకు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠ్యపుస్తకాలను పంపిణి చేస్తున్నామని గూడూరు మండల విద్యాశాఖ అధికారి ఆడెపు సుజాత తెలిపారు.శనివారం మండల కేంద్రంలోని ఎంఆర్సి లో భవనంలో ప్రభుత్వ పాఠశాలలకు టెక్ట్స్ బుక్స్ మరియు నోట్ బుక్స్ 2026-27 విద్యా సంవత్సరానికి గాను పాఠ్యపుస్తకాలు మరియు నోట్ బుక్ పంపిణీ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి ఆడెపు సుజాత ముఖ్య అతిథిగా హాజరై ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్స్, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనము అల్పాహారము ప్రభుత్వము అందిస్తుందని,ఈ చక్కటి అవకాశాన్ని గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో అధిక సంఖ్యలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు ఎమ్మార్సీ మిస్ కోర్డినేటర్స్ సుధాకర్,కంప్యూటర్ ఆపరేటర్ సంపత్,సిఆర్పిలు రవి,నరేష్,శోభన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు మొదటి వారంలోనే వేతనాలు చెల్లించాలి

- అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి పగిడిపాల తిరుపతమ్మ



**గూడూరు,జూన్06(జనంసాక్షి):**అంగన్వాడీలకు మొదటి వారంలోనే జీతాలు చెల్లించాలని యూనియన్ జిల్లా కోశాధికారి పగిడిపాల తిరుపతమ్మ ప్రభుత్వాన్ని కోరారు.శనివారం గూడూరు మండల కేంద్రంలో అంగన్వాడీ హెల్పర్స్,వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రీ ప్రైమరీ పీఎం శ్రీని తక్షణమే రద్దు చేయాలని స్థానిక తహసీల్దార్, ఎంఈఓ, సీడీపీఓకు వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రం పత్రాన్ని అందజేశారు.ఈసందర్భంగా తిరుపతమ్మ మాట్లాడుతూ గత,ప్రస్తుత ప్రభుత్వాలు నిర్ణయించిన ప్రీ ప్రైమరీ పీఎం శ్రీని తక్షణమే రద్దు చేసి, ప్రీ ప్రైమరీ పిఎంసి లను ఐసిడిఎస్ కు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంగనవాడి టీచర్స్,హెల్పర్స్ కు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి,ఐసిడిఎస్ ను బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి నెల మొదటి వారంలోనే వేతనాలు చెల్లించాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం,కనీస వేతనం 26,000 ఇవ్వాలని,చాలి చాలని వేతనాలతో తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని,ఉద్యోగ భద్రత,పిఎఫ్ లాంటి సౌకర్యాలు కల్పించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు జక్కుల మంగమ్మ,వెనుక భారతి ,పారిజాతం, స్వరూప, జ్యోతి,అనిత,లక్ష్మి,మంగ, సుశీల,రజిత,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియను బీఎల్వోలు వేగవంతంగా పూర్తి చేయాలి

- గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇన్చార్జి కమిషనర్ చాహత్ బాజ్ పాయి



**హనుమకొండ ప్రతినిధి జూన్ 6 (జనం సాక్షి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను బి ఎల్ వోలు మరింత వేగవంతంగాపూర్తి చేయాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇన్చార్జి కమిషనర్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో నూతనంగా నియమితులైన బిఎల్వోలతో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియపైపూర్తి చేయడంపై ఇన్చార్జి కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్, ఇన్చార్జి కమిషనర్ చాహత్ బాజ్ పాయి ఎన్నికల ప్రక్రియలో బూత్ లెవల్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు ప్రతిరోజు ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో మెరుగైన పురోగతి ఉండాలని బిఎల్వోలకు సూచించారు.ఈ సందర్భంగా ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ కార్యక్రమానికి సంబంధించిన మార్గదర్శకాలు, ఇంటింటి ధృవీకరణ ప్రక్రియ, అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో నమోదు చేయడం, మరణించిన లేదా శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వెళ్లిన వారి వివరాలను పరిశీలించడం వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎలాంటి పొరపాట్లు లేకుండా ఓటరు జాబితాల నవీకరణ చేపట్టాలని సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులను పాటిస్తూ, ప్రతి దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నాయబ్ తహసిల్దార్ ఎండి సుభాన్, బి ఎల్ వో లు పాల్గొన్నారు.

# మల్టీ పర్పస్ వర్కర్లతో కాంట్రాక్ట్ పనులు

## బాపునగర్‌లో వెలుగులోకి వచ్చిన సంఘటన



**చెన్నారావుపేట, జూన్ 6 ( జనం సాక్షి ):** రోజువారి పారిశుధ్య పనులను పక్కనపెట్టి గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లతో కాంట్రాక్టు పనులు చేయిస్తున్న సంఘటన మండలంలోని బాపునగర్ గ్రామంలో శనివారం వెలుగులోకి వచ్చింది. 2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామంలోని మల్టీపర్పస్ వర్కర్లతో గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పారిశుధ్య పనులు, త్రాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, తడి చెత్త, పొడి చెత్త సేకరణ నిర్వహణ, ప్రజారోగ్యం, మొక్కల పెంపకం, పల్లె ప్రకృతి వనం, స్మశాన వాటిక, నర్సరీ నిర్వహణ పనులను గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి చేయించాల్సి ఉంటుంది. కానీ మల్టీపర్పస్ వర్కర్లు డప్పు హనుమంతు, గుగులోతు రాజులతో ఎంబి రికార్డు చేయించుకునే కాంట్రాక్టు పనులను చేయిస్తున్నారు. గ్రామంలో రోడ్డు పక్కన వర్షపు నీరు వెళ్లడానికి రెండు సిమెంటు పైపులను వేయించి దాని పైన కంకర సిమెంట్ తో గచ్చు చెసే పనులను కాంట్రాక్టు పద్ధతిలో ఎంబి రికార్డు చేయించుకోవడానికి ప్రైవేటు కూలీలతో చేయించాల్సి ఉండగా గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లతో చేయిస్తుండడం పలు విమర్శలకు తావిస్తోంది. రోజువారి పారిశుద్ధ్య పనులను పక్కనపెట్టి ఎంబి రికార్డు చేయించుకునే సొంత పనులను మల్టీపర్పస్ వర్కర్లతో చేయించడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ ఉన్నత అధికారులు స్పందించి గ్రామంలో మల్టీపర్పస్ వర్కర్లతో రోజు వారి పారిశుధ్య పనులు చేయించే విధంగా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ‘సర్’ సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**వరంగల్ ప్రతినిధి, జూన్ 6 (జనం సాక్షి):**వరంగల్ జిల్లాలో జరుగుతున్న సర్ సర్వే ప్రక్రియను దుగ్గొండి మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం పరిశీలించారు.శనివారం దుగ్గొండి లో సర్వే నిర్వహణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రతి ఇంటికి చేరుకొని అర్హుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సూచించారు. సర్వే పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.ఈ ఎస్ ఐ ఆర్ పరిశీలనలో జెడ్పిసిఈఓ రామ్ రెడ్డి, దుగ్గొండి ఎమ్మార్వో సమ్మక్క , బి ఎల్ వో లు తదితరులు పాల్గొన్నారు

## పోచన్నపేటలో సరీసృపాల అవగాహన సదస్సు- పాములపై అపోహలు తొలగించిన అటవీ శాఖ



**బచ్చన్నపేట జూన్ 6 ( జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పర్యావరణ కార్యాచరణలో భాగంగా మండలంలోని పోచన్న పేట గ్రామ పాఠశాల ఆవరణలో శనివారం "సరీసృపాల అవగాహన సదస్సు ఒ ప్రత్యక్ష ప్రదర్శన" విజయవంతంగా నిర్వహించారు. అటవీ శాఖ ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్స్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్థులకు పాముల సంరక్షణ, వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్స్ సొసైటీ ప్రతినిధులు వివిధ జాతుల పాములను ప్రత్యక్షంగా ప్రదర్శిస్తూ ప్రజల్లో ఉన్న అపోహలు, భయాలను తొలగించే ప్రయత్నం చేశారు. మన ప్రాంతంలో కనిపించే విషపూరిత పాములు, విషం లేని సాధారణ పాములను వాటి శారీరక లక్షణాల ఆధారంగా ఎలా గుర్తించాలో విద్యార్థులకు ప్రాక్టికల్‌గా వివరించారు. ఈ సందర్భంగా నిపుణులు మాట్లాడుతూ, ఎక్కువ శాతం పాములు విషం లేనివేనని, అనవసర భయంతో వాటిని చంపకూడదని సూచించారు. పాములు ఎలుకల సంఖ్యను నియంత్రించడం ద్వారా వ్యవసాయానికి మేలు చేస్తాయని తెలిపారు. అలాగే పొరపాటున పాము కాటుకు గురైనప్పుడు భయపడకుండా వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి యాంటీ-వెనమ్ చికిత్స పొందాలని సూచించారు. వన్యప్రాణుల సంరక్షణలో సరీసృపాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్న నిర్వాహకులు, పాముల సంరక్షణపై ప్రజల్లో మరింత అవగాహన పెంచేందుకు ముద్రణ, ఎలక్ట్రానిక్ మీడియా ఈ సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ భాస్కర్, గ్రామ సర్పంచ్ ఫిరోజ్ ఖాన్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు జావీద్ హుస్సేన్, రమేష్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు ధర్మరాజ్, రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అటవీ శాఖ సిబ్బంది, ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్స్ సొసైటీ ప్రతినిధులు, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు

## సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

### సిఐ మల్లేష్



**చిట్యాల, జూన్ 06( జనం సాక్షి):** మండలం పరిధిలోని ఏడు గ్రామాలలో శనివారం స్థానిక ప్రజాప్ర తినిధులు, ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభ కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ గ్రామసభలలో చిట్యాల మండల పోలీస్ బృందం పాల్గొని, ప్రజలకు వివిధ సామాజిక అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. మండలంలోని నవాబుపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభ కార్యక్రమానికి చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్,సబ్ ఇన్స్పెక్టర్ పోచంపల్లి సతీష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఐ గ్రామ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ.. గ్రామాల పరిధిలో నేరాల నియంత్రణకు, భద్రతా పర్యవేక్షణకు సిసి కెమెరాల ఏర్పాటు ఎంతో ఆవశ్యకమని నొక్కి చెప్పారు. ప్రతి గ్రామం సిసి కెమెరాల నిఘా నీడలోకి రావడం ద్వారా శాంతిభద్రతలను పటిష్టంగా కాపాడుకోవచ్చని సూచించారు. అదేవిధంగా సమాజానికి పెను ముప్పుగా మారిన డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాల వినియోగం, రవాణాపై యువత, గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల రొంపిలో దిగి జీవితాలను నాశనం చేసుకోవద్దని, ఎవరైనా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశ్రీ, సర్పంచ్ రవి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## రైతులు అంతర పంటలు, పంట మార్పిడిపై దృష్టి పెట్టాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి
- అధిక రసాయన ఎరువులు వాడొద్దు
- క్యాన్సర్ ముప్పును కొనితెచ్చుకోవద్దు



**వరంగల్ ప్రతినిధి, జూన్ 6 (జనంసాక్షి):** ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు వేసిన పంటలు వెయ్యకుండా అంతర్ పంటలు వేసి, పంటల మార్పిడి పద్ధతి ద్వారా వ్యవసాయ రంగంలో లాభాలు గడించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అన్నారు. శనివారం ప్రజాపా లన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా దుగ్గొండి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు .సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపైనా దృష్టి సారించాలని సూచించారు. అవసరమైన పరిస్థితుల్లో వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన వరి వంగడాలను సాగు చేయాలని తెలిపారు. రైతులు కందులు, బంతిపూలు, కూరగాయలు వంటి అంత ర్ పంటలను ప్రోత్సహించాలని, పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలని సూచించారు. దీంతో రైతులకు అదనపు ఆదాయం లభించడమే కాకుండా, బంతిపూల వంటి పంటల ద్వారా క్రిమికీ టకాల ప్రభావాన్ని కూడా తగ్గించుకోవచ్చని చెప్పారు. అధిక రసాయనాలు కలిగిన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలని, వాటి వల్ల ఆరోగ్య సమస్యలు, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతులను రైతులు ఎక్కువగా అవలంబించాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న కలెక్టర్, తడి చెత్త, పొడి చెత్త, బయో వేస్ట్, సానిటరీ వేస్ట్‌ను వేర్వేరుగా సేకరించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని వీలైనంత వరకు నిరోధించాలని పిలుపునిచ్చా రు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఎలక్ట్రోల్ వాటర్ వంటి ద్రవాలను తీసుకోవడం అలవాటు చేసుకోవాలని, తగిన జాగ్రత్తలు పాటించి వడదెబ్బ బారిన పడకుండా చూసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఆడపిల్లల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, వారి చదువుకు కుటుంబాలు పూర్తి సహకారం అందించాలని సూచించారు. మహిళా సాధికారత, విద్యాభివృద్ధి ద్వారానే సమాజం పురోగమిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కామిశెట్టి ప్రశాంత్‌జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, దుగ్గొండి తహసిల్దార్ సమ్మక్క, గ్రామ ప్రజలు సంబంధిత శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

## సర్పంచ్ జాడి రాంబాబుకు పూర్వ విద్యార్థుల ఘన సన్మానం



**ఏటూరునాగారం,జూన్ 06(జనంసాక్షి).** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామ సర్పంచ్‌గా ఎన్నికై గ్రామ ప్రజలకు సేవలందిస్తున్న జాడి రాంబాబును ఆయనతో కలిసి చదువుకున్న 2003-2004 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఏటూరునాగారం మండల కేంద్రంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, ప్రజల విశ్వాసాన్ని పొందుతూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న జాడి రాంబాబు సేవలను అభినందించారు. గ్రామానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చి ప్రజలకు మరింత చేరువ కావాలని, సమాజ సేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. స్నేహితులు, సహచర విద్యార్థులతో కలిసి జరిగిన ఈ సన్మాన కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది. జాడి రాంబాబుతో తమ పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. సన్మానానికి స్పందించిన జాడి రాంబాబు, తనపై చూపిన అభిమానానికి పూర్వ విద్యార్థులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 2003-2004 పదవ తరగతి పూర్వ విద్యార్థుల మిత్రబృందం సభ్యులు పాల్గొన్నారు.

## గంజాయి రహిత మండలం లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు




**గంగారం జూన్ 6 (జనం సాక్షి)** జిల్లా పోలీసు అధికారి (ఎస్పీ) శ్రీ శబరిష్ నాయకత్వంలో జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక కార్యాచరణను చేపట్టిఒది. గంజాయి వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు మరియు చట్టపరమైన చర్యలను సమర్థవంతంగా అమలు చేస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా గంజాయి వినియోగంపై అనుమానం ఉన్న వ్యక్తులకు ప్రత్యేక టెస్ట్ కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించబడుతున్నాయి. పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయిన వారికి డీ-అడిక్షన్ సెంటర్ల ద్వారా కౌన్సిలింగ్ అందించి, మత్తు పదార్థాల బానిసత్వం నుండి బయటపడేందుకు అవసరమైన సహాయం మరియు మార్గదర్శకత్వం కల్పించబడుతోంది. అయితే, కౌన్సిలింగ్ అనంతరం కూడా తమ ప్రవర్తనలో మార్పు తీసుకురాకుండా గంజాయి వినియోగాన్ని కొనసాగించే వ్యక్తులపై చట్టపరమైన కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోబడతాయి. అదేవిధంగా, వ్యక్తిగత లేదా ఇతర కారణాల వల్ల గంజాయి అలవాటుకు బానిసలైన వారు స్వచ్ఛందంగా పోలీసు శాఖను సంప్రదించినట్లయితే, వారికి తగిన కౌన్సిలింగ్, వైద్య సహాయం మరియు సరైన మార్గనిర్దేశం సూచించి ఆ అలవాటు నుండి దూరం చేయడానికి పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుంది. గంజాయి విక్రయం, రవాణా, నిల్వ లేదా వినియోగానికి సంబంధించిన ఏదైనా సమాచారం ప్రజలకు తెలిసినట్లయితే, వారు టోల్ ఫ్రీ నంబర్ 87126 56999 కు సమాచారం అందించవచ్చు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి. ఉపయోగకరమైన సమాచారం అందించిన వారికి నగదు బహుమతి కూడా అందజేయబడుతున్నాయి గంగారం ఎస్సై కోటేశ్వర రావు తెలిపారు.

## పిఆర్‌సి నివేదికను వెంటనే అమలు చేయాలి



**ఖానాపూర్ జూన్ 05 (జనం సాక్షి)** ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన పి.ఆర్.సి నివేదికను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్య రాజేష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ వద్ద ఆ సంఘం జిల్లా ఎగ్జిక్యూటివ్ కార్యవర్గ సభ్యులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే తార్కాణం చేయడం ఏమాత్రం సరికాదని అన్నారు. ఆర్థికపరమైన బకాయిలను సైతం వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆయన వెంట జిల్లా కార్యవర్గ సభ్యులు మొగులూరి నవీన్, నెహ్రూ నాయక్, భూక్య రాము లు ఉన్నారు.

# కిశోర సంఘాల బాలికలకు అవగాహన సదస్సు



**దిలావర్పూర్ , జూన్ 6, (జనం సాక్షి):**దిలావర్పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్నేహ కిషోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి డాక్టర్ కొత్తపల్లి విజయలక్ష్మి హాజరై మాట్లాడుతూ.. అమ్మానాన్నల మాటను గౌరవిస్తూ సమాజంలో జరుగుతున్న ప్రతి విషయంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సమాజంలో జరుగుతున్న పలు విషయాలపై అవగాహన కల్పించారు, మంచి ఆహారం తీసుకోవాలని ఆడపిల్లలకు ప్రోటీన్లు విటమిన్లు, పోషకాలు గల ఆహారం ఎంతో అవసరమని సూచించారు, సోషల్ మీడియాలో సమయాన్ని వెచ్చించి తమ జీవితంలో నాశనం చేసుకోవద్దని మంచి విద్యతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. అనంతరం రక్తహీనత పరీక్ష నిర్వహించారు. ఆరోగ్యంపై కొన్ని చిట్కాలను వైద్యాధికారి ప్రియాంక వివరించారు. ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని ఎలాంటి భయాందోళన గురి కావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎం శోభారాణి, ఏపీఎం అడ్డిగబోసు, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ సంధ్యారాణి, పి హెచ్ ఎన్ దుర్గాభవాని, సీసీలు ముత్యం పోశెట్టి శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ సురేష్ అకౌంటెంట్ మహేష్, వివోఏలు, కిశోర బాలికలు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య... ఎంపీఓ గోవర్ధన్



**దిలావర్పూర్ ,జూన్ 6, (జనం సాక్షి):**దిలావర్పూర్ మండలంలోని మాయాపూర్ గ్రామంలో శనివారం నిర్వహించిన బడిబాట కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాన్ని ఎంపీఓ గోవర్ధన్ సందర్శించి కూలీలతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు ఉన్నాయని, ప్రతి చిన్నారి విద్యకు దూరం కాకుండా చూసుకోవాలని, తమ పిల్లలను తప్పనిసరిగా సర్కారు బడుల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చదివించడం వల్ల తల్లిదండ్రులకు ఆర్థిక భారం కూడా తగ్గుతుందని వివరించారు. బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తో పాటు ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శేఖర్, గ్రామ సర్పంచ్ తదితరులు ఉన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా సర్పంచ్

## సర్పంచ్ కుసునపల్లి లక్ష్మణ్



**తాండూర్, జూన్ 06( జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం లో మార్నింగ్ వాక్ లో భాగంగా మాదారం గ్రామపంచాయతీ పోచంపల్లి లోని బోరం శంకర్ అనే నిరుపేద కుటుంబం అనారోగ్యం బారిన పడడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి బియ్యం మరియు నగదు సాయం చేసి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పడం జరిగింది నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించడం జరిగింది అలాగే ఉచిత కరెంటు అందరికీ వస్తుందా అని తెలుసుకుంటూ ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందరికీ అందేలా గ్రామస్తులు అందరికీ ప్రభుత్వ పథకాల పట్ల పూర్తిగా అవగాహన కల్పించడం జరిగింది ప్లాస్టిక్ వాడడం ప్రమాదకరమని తెలియజేస్తూ ఇంటి చుట్టుపక్కల శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులను బడి ఈడు పిల్లలని ప్రైవేటు బల్లకు కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుసునపల్లి లక్ష్మణ్ ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి వార్డు సభ్యులు గొర్లపల్లి భామేష్ కాంగ్రెస్ నాయకులు మీసా శంకర్ మరియు పోచంపల్లి గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

# వాహనాలు తనిఖీ



**దస్తురాబాద్, ఏప్రిల్ 07 (జనంసాక్షి):**మండల కేంద్రంలోని గ్రామ శివారులో వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ సాయికుమార్. వాహన దారులు అందరు వాహన పత్రాలని కలిగి ఉండాలని మరియు సరైన నంబర్ ప్లేట్ కూడా ఉండాలని, వాహనంపై ఎటువంటి చలాన్‌లు ఉండకూడదని తెలిపారు. ద్విచక్ర వాహనం, ఆటో రిక్షా వాహనం, ట్రాక్టర్లు మరియు కార్లు మైనర్ డ్రైవింగ్ చేయడానికి అనుమతించబడదు, ఒక వేళ నిబంధనలను ఉల్లంగిస్తే వాహనాల యజమానులకు కఠినమైన శిక్ష తప్పదు అని తెలిపారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను ఎప్పుడు వెంట తీసుకుని వెళ్లాలని, తప్పకుండ ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించాలని కోరారు. ఒకవేళ మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపైన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు చేయబడును అని అన్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే వారిపైన కేసు వేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు. తగిన పత్రాలు లేని వాహనానికి చలానా వేసినట్లు ఎస్ ఐ తెలిపారు. ఈ కార్యక్రమం లో కానిస్టేబుల్ సురేందేర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా అక్రమ రైస్ మిల్లు కట్టడాలు



**కడెం: జూన్ 6 (జనం సాక్షి)** కడెం మండల కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో రాజకీయ నాయకుల అండదండలతో పలువురు బడా బాబులు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ రైస్ మిల్ల కట్టడాలు జోరుగా కడుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒక సామాన్యుడు అడవి ప్రాంతం నుంచి ఏం తెచ్చిన పట్టుకునే అధికారులు, రైస్ మిల్ల కట్టడాల కోసం అడవి ప్రాంతం నుంచి రాయి,ఇసుక, మట్టి లాంటి అక్రమ రవాణా కొనసాగిస్తున్నప్పటికీ, అధికారులకు కూతవేటి దూరంలోనే కట్టడాల నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదనీ పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని గత సంవత్సరం చూసినట్లయితే అధికారులు పలు రైస్ మిల్లను సోదాలు చేసినప్పటికీ మండలంలోని పలు రైస్ మిల్లు యాజమాన్లు ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్ను అలాగే ఉండగా, నూతనంగా మళ్ళీ కొనసాగిస్తున్నారు. అది అలా ఉండగా మరి కొంతమంది నాయకులు అండదండలతో ఏలాంటి అనుమతులు లేకుండా నూతనంగా కట్టడాలు మొదలుపెట్టారనీ అందులో కొన్ని పలు గ్రామాలకు సమీపంలో ఉన్నటువంటి రైస్ మిల్లు బాయిల్డ్ రైస్ మిల్ అని తెలియడంతో గ్రామాలలో చర్చనీయాంశంగా మారింది. రైతుల పంటలు పండించేటువంటి సారవంతమైన భూములు, స్వచ్ఛమైన గాలి, వాతావరణం, కలుషితమై దుర్వాసన వెలువడుతూ ప్రాణాంతకంగా మారుతుందని, పచ్చని పల్లెల్లో ఇలాంటి రైస్ మిల్లు కడితే పల్లె కూడా గాలి నీరు భూమి వాతావరణ మొత్తం కూడా కలుషితమై అనేక వ్యాధుల బారిన పడదామని తమ జీవితాలు భావితరాల భవిష్యత్తు నాశనం అవుతుందని వెంటనే అలాంటి రైస్ మిల్ల కట్టడాలను సంబంధిత ఉన్నత అధికారులు, నాయకులు స్పందించి వెంటనే ఆపివేయాలని పలు గ్రామస్తుల ప్రజలు కోరుకుంటున్నారు.

# రాజీవ్ నగర్ ప్రత్యేక గ్రామసభ

## సర్పంచ్ మామిడాల లలిత రాజేశం



**తాండూర్, జూన్ 06( జనం సాక్షి)**మంచిర్యాల జిల్లా :తాండూర్ మండలంలోని రాజీవ్ నగర్ గ్రామపంచాయతీలో శనివారం సర్పంచ్ లలిత అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు,ఈ గ్రామసభలో ముఖ్యంగా:ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్ డబ్ల్యు ఎం) నిబంధనలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.గామపంచాయతీ చేపట్టవలసిన పారిశుద్ధ్య కార్యక్రమాల గురించి చర్చించారు.'జల సంరక్షణ -- మన సంరక్షణ" కార్యక్రమంలో భాగంగా నీటిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించాలని సూచించారు.భూగర్భ జలాల పరిరక్షణ కోసం ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలునిర్మించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడాల లలిత , ఉపసర్పంచ్ శ్రీ కె. సుభాష్ , స్పెషల్ ఆఫీసర్ ఉ ఎంపీవో అనిల్‌కుమార్ , తాండూరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ , పంచాయతీ కార్యదర్శి రమాదేవి, పాలకవర్గ సభ్యులు, మాజీ సర్పంచ్ కొత్తపల్లి శ్రీమామిడాల రాజేశం, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా జాన్సన్ నాయక్ జన్మదిన వేడుకలు



**కడెం: జూన్ 6 (జనం సాక్షి)** బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్య జాన్సన్ నాయక్ జన్మదిన సందర్భంగా కడెం నాయకుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఖానాపూర్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మండల నాయకులు మర్యాదపూర్వకంగా జాన్సన్ నాయాక్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి పూల గజమాలవేసి, శాలువాలు కప్పి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. పార్టీ సీనియర్ నాయకులు ఇస్లావత్ గంగన్న, ఎండి హసీబ్, ఇస్లావత్ శేఖర్, కానగంటి మల్లేష్, రతనాల పోశం, మల్లేష్ కోటయ్య, రంజిత్ రెడ్డి, అలాగే పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు

**చెన్నూర్ జూన్ 6 (జనం సాక్షి )** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ప్రధాన లక్ష్యమని చెన్నూర్ టౌన్ సీఐ బన్సీలాల్ అన్నారు. శనివారం చెన్నూరు పట్టణంలోని కొత్త బస్టాండ్ పరిసర ప్రాంతాలు, పాన్ షాపులు, ఆటో స్టాండ్ తదితర ప్రదేశాలలో డాగ్ స్క్వాడ్‌తో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతు యువత భవిష్యత్తును నాశనం చేసే డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలకు ఎవరైనా పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. ఈ తనిఖీల్లో చెన్నూర్ టౌన్ ఎస్సై రాజశేఖర్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# మహిళలు, బాలికలు తమ సమస్యలపై నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలి

## కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 06(జనంసాక్షి ):** ఆసిఫాబాద్ మండలంలోని పాడిబండ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక గ్రామసభ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నితికా పంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామసభలో ప్రజలను, ముఖ్యంగా మహిళలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, బాలికలు తమపై జరిగే వేధింపులు, గృహహింస, సైబర్ నేరాలు, మోసాలు, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా, ఈవ్‌టీజింగ్ వంటి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని అన్నారు. మహిళలు, బాలికల భద్రతకు తెలంగాణ పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, మహిళల రక్షణ కోసం ప్రభుత్వం, పోలీస్ శాఖ అమలు చేస్తున్న పలు కార్యక్రమాల గురించి వివరించారు. షీ టీమ్స్, భరోసా సెంటర్లు, ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ సేవలు, సైబర్ భద్రత అవగాహన కార్యక్రమాలు, డయల్-100, డయల్-112, హాక్ ఐ (హేక్ అయి ) యాప్, మహిళా హెల్ప్‌లైన్-181, చైల్డ్ హెల్ప్‌లైన్-1098 వంటి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. సైబర్ మోసాలకు గురైనట్లయితే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై వెంటనే సమాచారం అందించాలని కోరారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, సమాజ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. గ్రామసభలో గ్రామస్తులు తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకురాగా, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్, ఆసిఫాబాద్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ సతీష్, డివిజనల్ లెవల్ పంచాయతీ ఆఫీసర్ ఉమర్, భరోసా సెంటర్ ఇన్‌చార్జి ఎస్ఐ దివ్య, జిల్లా మరియు మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, యువత మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుబీర్‌లో పందుల సంచారంపై నిషేధం

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



**కుబీర్, జూన్ 06, (జనంసాక్షి):** రాబోయే వర్షాకాలం దృష్ట్యా గ్రామంలో పారిశుధ్య లోపం ఏర్పడకుండా, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు కుబీర్ గ్రామ పంచాయతీ కఠిన నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవ్ పందుల యజమానులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాకాలంలో పందుల వల్ల టైఫాయిడ్, కలరా వంటి పలు రకాల అంటువ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, ప్రజల ఆరోగ్య రక్షణ దృష్ట్యా పందులను ఎట్టి పరిస్థితుల్లోనూ గ్రామ నివాస ప్రాంతాల్లో ఉంచకూడదని ఆయన స్పష్టం చేశారు. పందుల పెంపకందారులు తమ పందులను తక్షణమే గ్రామానికి కనీసం మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ఒకవేళ ఈ ఆదేశాలను ఖాతరు చేయకుండా గ్రామంలో పందులను సంచరింపజేస్తే, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జరిమానాలతో పాటు చట్టపరమైన విచారణ ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. గ్రామ పారిశుధ్యం, ప్రజారోగ్య పరిరక్షణలో గ్రామస్థులు, ముఖ్యంగా పందుల యజమానులు సహకరించాలని ఆయన కోరారు. ఆయనతో పాటు ఉప సర్పంచ్ సూది గంగాధర్ ఉన్నారు.

# వర్షాకాలం గ్రామాలలోని ప్రజలను అప్రమత్తం చేయాలి

## చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ



**చెన్నారావుపేట, జూన్ 6 ( జనం సాక్షి):** వర్షాకాలం గ్రామాలలోని ప్రజలను అప్రమత్తం చేయాలని చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ అన్నారు. శనివారం అక్కల్ చెడ, గొల్లభామ తండా, గొల్లపల్లె, జీడిగడ్డ తండా, కాల్ నాయక్ తండ, కోనాపురం, లింగాపురం, ఉప్పరపల్లి గ్రామాలలో వర్షాకాలం సన్నద్ధత పై గ్రామసభలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకం, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ వాడకం నిషిద్ధం, వన మహోత్సవం, సురక్షిత త్రాగునీరు, వరద నిర్వహణ భద్రత, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాలపై గ్రామ సభలలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో గ్రామాలలోని పైన పేర్కొనబడిన అంశాల పట్ల అవగాహన కల్పించి సన్నద్ధం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్కల్ చెడ స్పెషల్ ఆఫీసర్ తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ, ఉప్పరపల్లి స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో వెంకటసాయి శివానంద్, కోనాపురం స్పెషల్ ఆఫీసర్ ఎంపీఓ తండ జగదీష్, లింగాపురం స్పెషల్ ఆఫీసర్ ఏపిఎం తిలక్ కుమార్ గౌడ్, కాల్ నాయక్ తండ స్పెషల్ ఆఫీసర్ ఏవో గోపాల్ రెడ్డి, గొల్లభామ తండా స్పెషల్ ఆఫీసర్ పిఆర్ఏఈ సృజన్ కుమార్, గొల్లపల్లె స్పెషల్ ఆఫీసర్ మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ రణధీర్, జీడిగడ్డ తండా స్పెషల్ ఆఫీసర్ ఏపీఓ అరుణ, సర్పంచులు భూక్య బుజ్జి సురేష్, గుగులోతు బాలు నాయక్, గుగులోతు నీల, బానోతు వినోద లాల్ సింగ్, లావుడియా తిరుపతి నాయక్, మైదం రాకేష్, పురం అనిత రాంబాబు, చిలపాక అనిత మొగిలి, పంచాయతీ కార్యదర్శులు చేరాలు, షాహిద్ పాషా, కృష్ణంరాజు, సంతోష్, ప్రదీప్, నరసింహా రాములు, అనిత, జూనియర్ అసిస్టెంట్ మహమ్మద్ అమ్జద్ ఖాన్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్దే ధ్యేయం

## వైస్ చైర్మన్ మిట్టపల్లి సరిత-శ్రీనివాస్



**రామకృష్ణాపూర్, జూన్ 06 (జనంసాక్షి):** మున్సిపాలిటీలోని 22వ వార్డు అభివృద్ధి తన లక్ష్యమని వార్డు కౌన్సిలర్, వైస్ చైర్మన్ మిట్టపల్లి సరిత-శ్రీనివాస్ పేర్కొన్నారు. వార్డులోని స్నేహ గణేష్ మండపం వద్ద ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వార్డు సభను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజల నుండి పలు సమస్యలపై వినతి పత్రాలను స్వీకరించారు. వైస్ చైర్మన్ సరిత మాట్లాడుతూ 22వ వార్డు కొంత భాగం సింగరేణి, మరికొంత భాగం మున్సిపాలిటీ పరిధిలో ఉందని, మున్సిపాలిటీ విభాగం నుండి ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే సింగరేణి పరిధిలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించడానికి ఏరియా జి.ఎం. దృష్టికి తీసుకెళ్తామన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని వార్డుల్లో పెరిగినటువంటి పిచ్చి మొక్కలను తొలగించడంతోపాటు, డ్రైనేజీలలో నీరు సక్రమంగా వెళ్లే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం నుండి రావలసిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ మారుతి ప్రసాద్, ఆర్వో సతీష్, సానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్, కౌన్సిలర్లు కౌడగొని సాంబయ్య, ఆర్నె సంధ్య, రంగ లక్ష్మి, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# వరి కొయ్యలు తగలపెడితే కట్టిన చర్యలు

## రూరల్ సిఐ అంజలి

**మహబూబాద్ బ్యూరో, జూన్ 06(జనం సాక్షి):** పంట పొలాల్లో వారి కొయ్యలు తగలపెడితే కట్టిన చర్యలు తీసుకుంటామని మహబూబాబాద్ రూరల్ సిఐ అంజలి అన్నారు. ముదుపుగల్ గ్రామంలో గ్రామ పెద్దలు మరియు రైతులతో సమావేశమై అవగాహన కార్యక్రమం లో వారు మాట్లాడుతూ కొంతమంది రైతులు తమ పొలాల్లో ఉన్న గడ్డి, వరి కయ్యలను తొలగించడానికి తెలియక లేదా అనుకోకుండా మరియు కావాలనే కొంతమంది నిప్పు పెడుతున్నారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో పొలాల్లో ఎండిపోయిన వరి కయ్యలు, గడ్డి ఎక్కువగా ఉండటం వల్ల ఆ మంటలు వేగంగా వ్యాపించి పక్కనే ఉన్న ఇతర రైతుల పంటలకు అంటుకుంటున్నాయి.దీని వలన మామిడి తోటలు, పామ్ ఆయిల్ తోటలు మరియు ఇతర వ్యవసాయ పంటలు దగ్ధమై రైతులకు తీవ్ర నష్టం కలుగుతోందన్నారు.అందువల్ల రైతులందరూ తమ పొలాల్లో గడ్డి, వరి కయ్యలు లేదా ఇతర వ్యవసాయ అవశేషాలకు నిప్పు పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఎవరైనా ఇటువంటి చర్యలకు పాల్పడినట్లయితే వారి మీద చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధికి గ్రామసభలే వేదిక

## మహా ముత్తారం సర్పంచ్ కొండ గొర్ల బాపు



**మహా ముత్తారం జూన్ 6 (జనం సాక్షి)**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు.మండల కేంద్రం లో శనివారం నిర్వహించిన గ్రామ సభలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కొండగొర్ల బాపు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొండ గొర్ల బాపు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామసభలు కీలక వేదికగా నిలుస్తాయని, ఆయన అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచిం చారు, గ్రామ ప్రజలు తమ సమస్యలను గ్రామసభల్లో స్వేచ్ఛగా తెలియజేయాలని వాటిని నమోదు చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో, మండల తాసిల్దార్ దండు శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారి ప్రకాష్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అనూష, ఏఎస్ఐ కుమాంˇస్వామి, విద్యుత్ శాఖ, సబ్ ఇంజనీర్ కొమురయ్య, మరియు అధికారులు,ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాన్సన్ జన్మదిన వేడుక

**ఖానాపూర్ జూన్ 06 (జనం సాక్షి)**బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి భూక్య జాన్సన్ నాయక్ జన్మదిన వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. శనివారం జాన్సన్ నాయక్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని నియోజకవర్గ కేంద్రంలోని క్యాంపు కార్యాలయం వద్ద కార్యకర్తల సమూహంతో పండగ వాతావరణం నెలకొంది. నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలు పార్టీ శ్రేణులు తరలివచ్చి జాన్సన్ ను పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వందలాది సంఖ్యలో కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## సమ్మర్ క్యాంప్ క్రికెట్ టి - 20 లీగ్ టోర్నమెంట్

### జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలి



**మహబూబాబాద్ బ్యూరో, జూన్ 06 (జనం సాక్షి):** హైదరాబాద్ క్రికెటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ డిస్టిక్ క్రికె అసోసియేషన్ సహకారంతో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న సమ్మర్ క్రికెట్ క్యాంప్ క్రీడాకారులకు మహబూబాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ క్రికెట్ టి20 లీగ్ టోర్నమెంట్ ను నేడు జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ గత నెల రోజులుగా మహబూబాద్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న సమ్మర్ క్రికెట్ క్యాంప్ లో క్రీడాకారులకు క్రికెట్ క్రీడా మెలకువలను నేర్పించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా వారిని తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వారి క్రీడ ప్రతిభను వెలికి తీసేందుకు నేటి నుండి సమ్మర్ క్యాంప్ క్రికెట్ టి20 లీగ్ టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు టి20 లీగ్ ద్వారా క్రికెట్ ఆడించడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో వివిధ టోర్నమెంట్ లో జిల్లాల స్థాయి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయికి ఎదిగే విధంగా మంచి ప్రతిభను కనబరుస్తున్నా రన్నారు. ఈ సందర్భంగా వందలాదిమంది క్రీడాకారులు ఈ క్యాంపులో పాల్గొని నెల రోజుల గా దిగ్విజయంగా ముందుకు పోతుందని భవిష్యత్తులో ఈ క్యాంపు కొనసాగుతుందన్నారు. సమ్మర్ క్యాంప్ క్రికెట్ టీ20 టోర్నమెంట్ లో జిల్లా క్రీడల అధికారి డిఎస్ఓ జ్యోతి క్రికెటీ అసోసియేషన్ చీఫ్ కోచ్ మెతుకు కుమార్, సహాయ కోచ్ లు తోట వినయ్, సాద్విత్ రెడ్డి క్రీడాకారులు అనిర్వేశ్, పిట్టల శ్రావణ్, పరమేశ్వర్, హేమంత్ రెడ్డి, చరిత్ రెడ్డి, నీలం వెంకటేశ్వర్లు, జైనీల్ తరుణ్, మనీష్, అవినాష్ మరియు వెలుగు శ్రవణ్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



**శాయంపేట , జూన్ 6 ( జనం సాక్షి)** శాయంపేట మండల కేంద్రానికి చెందిన సామల రఘు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ క్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులుస ్త్యనారా యణరావు శనివారం రఘు నివాసానికి వెళ్లి పరామర్శించారు. రఘు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రఘు ముగ్గురు కూతుళ్లు ,భార్య రమాదేవిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రఘు కుమార్తెలకు తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ధైర్యంగా ఉండాలని ధైర్యం కల్పించారు. ఈకార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, మత్స్యగిరి స్వామి ఆలయ చైర్మన్ సామల బిక్షపతి, పోలీస్ రాజిరెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, చిందం రవి పాల్గొన్నారు.

## అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రకృతి నడక పక్షుల పరిశీలన

**మహదేవపూర్: జూన్ 6 (జనంసాక్షి).** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున అటవీ శాఖ ఆధ్వర్యంలో మహదేవపూర్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలో బ్రాహ్మణ పల్లి బీట్ లో రేంజ్ ఆఫీసర్ రవి సెక్షన్ ఆఫీసర్స్ బీట్ ఆఫీసర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో కలిసి బ్రాహ్మణపల్లి బీట్ లో ప్రకృతి నడక పక్షుల పరిశీలన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ. విద్యార్థులు అటవీ ప్రాంతాల్లోని జీవ వైద్యము వివిధ రకాల పక్షులు వాటి ఆవాసాలు పర్యావరణ సమతుల్యతలో వాటి ప్రాంతం గురించి రేంజ్ ఆఫీసర్ రవి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బొక్కల ప్రభాకర్ రెడ్డి, బందం రాజిరెడ్డి, మడక మధు రతన తిరుపతి రాజబాబు మనోజు గుడ్ మార్నింగ్ స్కూలు ఉపాధ్యాయుడు పంచాయతీ కార్యదర్శి కల్పన విశ్రాంతి ఉద్యోగులు రాజయ్య దడిగెల శంకరయ్య విద్యార్థులు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రజలు బిఆర్ఎస్ పార్టీ పరిపాలన కావాలని కోరుకుంటున్నారు

**గోవిందరావుపేట. జూన్.( జనం సాక్షి ). 06.06.26.** రాష్ట్రంలో ప్రజలు మళ్లీ బిఆర్ఎస్ పార్టీ పాలన కావాలని కోరుకుంటున్నారని ఆ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. శనివారం మండలంలో లక్ష్మణ్ బాబు పర్యటన కొనసాగింది. ఈ సందర్భంగా ఉద్యమకారులు మరియు కార్యకర్తలతో లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ములుగు గడ్డపై గులాబీ జెండా ఎగరవేయటం ఖాయం కేసీఆర్ ముఖ్యమంత్రి కావటం తథ్యం అన్నారు. పార్టీ బలోపేతానికి అందరం కలిసికట్టుగా ఉండి ప్రజా సమస్యలపై గళం ఎత్తి కాంగ్రెస్ పార్టీ ఇస్తానన్న 420 హామీలను ఆరు గ్యారెంటీలను అన్ని వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తూ రైతులను మభ్యపెడుతూ రైతులను తీవ్ర ఇబ్బందులను పెడుతున్న కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీసి రైతాంగానికి ధైర్యాన్ని కల్పించి బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలన్నారు. ములుగు నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరవేసి రాష్ట్రంలో కెసిఆర్ ని ముఖ్యమంత్రి చేసుకునే లక్ష్యంతో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఉండి ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులుకు సూచించారు.. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తకి గెలిచిన సర్పంచ్ లు అందరికీ నేను అండగా ఉంటానని వారికి ఏ సమస్య వచ్చినా ముందుండి నేను కొట్లాడుతానని అన్నారు ములుగు నియోజకవర్గంలో గెలిచిన సర్పంచులు అందరూ ఒకే తాటిపై ఉండి వాళ్లకు రావాల్సిన హక్కుల కోసం పోరాడి ప్రజలకు మరింత చేరువై ప్రజా సమస్యలపై కొట్లాడి అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని



మరియు రాబోయే రెండున్నర సంవత్సరాలలో మళ్ళీ మనమే అధికారంలోకి వస్తామని కచ్చితంగా కెసిఆర్ నాయకత్వన అప్పుడు మన గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు లాకావత నరసింహ నాయకులు మాజీ ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి మరియు మాజీ వైస్ ఎంపీపీ స్వప్న లక్ష్మారెడ్డి మాజీ ఎంపిటిసి లకావత్ చందులాల్ గోవిందరావుపేట మాజీ ఉపసర్పంచ్ అల్లమనేని హనుమంతరావు సర్పంచులు భూక్య సీతారాం మాలోత్ గాంధీ పాపయ్యపల్లి సర్పంచ్ ధరావత్ రాకేష్ సీనియర్ నాయకులు బొల్లం ప్రసాద్ మరియు కాంపాటి కృష్ణ గారు సీనియర్ నాయకులు పూర్ణచందర్ మరియు పసర వార్డ్ నెంబర్ భాను ప్రకాష్ మరియు ఉపసర్పంచ్ అజ్మీర శాంత నరసింహ నాయక్ వార్డు సభ్యులు భూక్య జీవన్ పాల్వ్య రజిత రుద్రవీణ మల్లేష్ గౌడ్ అజ్మీర బాలు పకీర రమేష్ రూప్ సింగ్ సాయికుమార్ లక్ష్మణ్ ధరమ్ సింగ్ పవన్ గోవిందరావుపేట మాజీ సర్పంచ్ పురం అధ్యక్షుడు మోహన్ రాథోడ్ మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## అక్కంపేటలో ఘనంగా ‘ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

- మహిళల భద్రత, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన
- ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ శంఖ్వార్

**ఆత్మకూర్, జూన్ 6 (జనం సాక్షి):** పరకాల సబ్ డివిజన్ పరిధిలోని ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో ‘ప్రజాపాలన -- 99 రోజుల కార్యక్రమం’ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ శంఖ్వార్ ఐపీఎస్, పరకాల ఏసీపీ సతీష్ బాబు హాజరుకాగా, ఆత్మకూరు సి ఐ ఆర్. సంతోష్ పర్యవేక్షణలో ఈ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా డీసీపీ అంకిత్ కుమార్ శంఖ్వార్ గ్రామ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన తన ప్రసంగంలో ముఖ్యంగా మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన “అరైవ్ అలైవ్” జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలని, మాదకద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అలాగే, గ్రామంలో శాంతిభద్రతల పరిరక్ష ణకు, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి నిర్వహణ ఎంతో కీలకమని స్పష్టం చేశారు. ప్రతిభావంతుడైన విద్యా ర్థికి సన్మానం:పదో తరగతి ప్రభుత్వ పాఠశాల ఫలితాల్లో 600 మార్కులకు గానూ 569 మార్కులు సాధించి, అత్యంత ప్రతిష్టా త్మకమైన రాజీవ్



గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఐఐఐటి బాసర) లో సీటు సంపాదించిన అక్కంపేట గ్రామానికి చెందిన విద్యార్థి వాసరి మహేష్‌ను డీసీపీ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థి అద్భుతమైన విద్యా ప్రతిభను కొనియాడుతూ, ఆయన చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి , మండల విద్యాధికారి , అక్కంపేట గ్రామ సర్పంచ్ ముద్దం సాంబయ్య , విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ తో పాటు ఇతర ప్రభుత్వ అధికారులు, గ్రామ ప్రముఖులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి కంప్యూటర్ నేర్చుకోవాలి

### స్టేషన్ ఘన్పూర్ ఏసీపీ ఆర్ బీమ్ శర్మ



**స్టేషన్ ఘన్పూర్, జూన్ 06 ( జనం సాక్షి ) :** ప్రతి విద్యార్థి చదువు తోపాటు తప్పనిసరిగా కంప్యూటర్ నేర్చుకోవాలని స్టేషన్ ఘన్పూర్ ఏసీపీ ఆర్ బీమ్ శర్మ అన్నారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి లో హాని కంప్యూటర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నీల రాకేష్ ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు హాని కం ప్యూటర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఏసీపీ భీమ్ శర్మ శనివారం సర్టి ఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్ భీమా శర్మ విద్యార్థులకు, తల్లిదండ్రులకు వారి యొక్క అమూ ల్యమైన సూచనలను తెలియజే యడం జరిగింది. అనంతరం ఏసీపీ భీమా శర్మ కి హని కంప్యూటర్ ఎడ్యుకేషన్ తరపున డైరెక్టర్ నీల రాకేష్ జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనీ కంప్యూటర్ ఎడ్యుకేషన్ చైర్మన్ నీల వెంకటేశ్వర్లు , కంప్యూటర్ ట్రయినర్స్ సంధ్య,చందర్,ప్రముఖులు కట్ల సదానందం, మేక ల విద్యార్థిని ,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## గ్రామపంచాయతీ సిబ్బంది కుటుంబానికి ఆర్థిక సహాయం



శాయంపేట, జూన్ 6 (జనం సాక్షి)శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బంది దై నంపెల్లి రజనీకర్ కూతురు పల్లవి ఇటీవల అకాల మరణం చెందగా బాధలో ఉన్న కుటుంబానికి పాలకవర్గం అండగా నిలిచింది. మృతురాలి కుటుంబానికి మనోధర్యం కల్పించేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం తరపున 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గజ్జి ఐలయ్య మాట్లాడుతూ సిబ్బంది కుటుంబంలో జరిగిన ఈ విషాదం మనందరినీ కలిచి వేసింది గ్రామపంచాయతీ పాలకవర్గం ఎల్లవేళల వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజారామ్, ఉప సర్పంచ్ తుడుం రాజు, వార్డ్ సభ్యులు ప్రతాప్, ప్రమీల, రాజు, సాయి లక్ష్మి, మహేందర్, రమేష్, హారతి, పద్మ, స్వప్న, ప్రవీణ్ కుమార్, స్రవంతి, చిట్టి రెడ్డి జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం విజయవంతానికి రాజకీయ పార్టీలు సహకరించాలి




**వరంగల్ ఎంజీఎం, జూన్ 6(జనంసాక్షి):**భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయి కోరారు. శనివారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలను మరింత ఖచ్చితత్వంతో రూపొందించేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అర్హులైన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించడంతో పాటు మరణించిన, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన, ద్వంద్వ నమోదు కలిగిన మరియు అనర్హులైన పేర్లను జాబితాల నుంచి తొలగించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించే ఇంటింటి ధృవీకరణ ప్రక్రియలో ప్రతి రాజకీయ పార్టీ ప్రతి పోలింగ్ కేంద్రానికి బూత్ లెవల్ ఏజెంట్లను నియమించి చురుకుగా పాల్గొనాలని సూచించారు. క్షేత్రస్థాయిలో జరిగే పరిశీలనలో అర్హులైన ఓటర్ల నమోదు, ద్వంద్వ నమోదుల గుర్తింపు, చిరునామా మార్పులు, మరణించిన ఓటర్ల వివరాల నిర్ధారణలో సహకరించాలని కోరారు. ఎన్నికల చట్టం ప్రకారం ఒక వ్యక్తికి ఒకే నియోజకవర్గంలో, ఒకే ఓటరు నమోదు మాత్రమే ఉండాలని స్పష్టం చేశారు. ఓటరు జాబితాలో అర్హులైన వారి పేర్లు మిస్ కాకుండా, అనర్హుల పేర్లు కొనసాగకుండా రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఓటర్లు తమ వద్ద ఉన్న గుర్తింపు పత్రాలలో ఏదైనా ఒకదానికి సంబంధించిన ధృవీకరణ పత్రాన్ని స్వీయ ధృవీకరణ (సెల్ఫ్ అటెస్టేషన్)తో సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిబంధనలు, విధానాలు, కాలపట్టిక, కార్యాచరణ అంశాలపై సమావేశంలో సమగ్ర అవగాహన కల్పించారు. అనుమానాలు, సందేహాలు తలెత్తిన సందర్భంలో తహసీల్దార్లు, సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. త్వరలో బూత్ లెవల్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు మహ్మద్ ఇక్బాల్, శ్రీకాంత్, డిటి సుభాన్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




**పాలకుర్తి, జూన్ 06(జనంసాక్షి)** గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వర్కల వేదవతి అన్నారు. శనివారం మండలంలోని పాలకుర్తి, దర్దెపల్లి, శాతాపురం, ముత్తారం, హత్యాతండా, బీక్యానాయక్ పెద్దతండా, లక్ష్మీనారాయణపురం, గో పాలపురం, విస్నూరు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి గ్రామ సభకు ముఖ్యఅతిధిగా హాజరై ఆమె మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాల్లో చెత్తా చెదారం వేయవద్దని తెలిపారు. తడిపొడి చెత్తను వేరు చేసి పంచాయతీ చెత్త సేకరణ ట్రాక్టర్లో వేయాలని సూచించారు. ప్రజలు తమ ఇంటి పన్నులు చెల్లించి పంచాయతీల అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కమ్మగాని విజయ, రేణుక, ప్రదీప్, బిచ్యానాయక్,రజిత. పాలకుర్తి గ్రామపంచాయతీ కార్యదర్శి రబీనా సుల్తానా. జిపిఓ రేణుక. వార్డు సభ్యులు వీరమనేని హనుమంతరావు. కత్తి దస్తగిరి. నెమరు గోమ్మల శ్రీనివాసరావు. కమ్మ గాని శ్రీకాంత్. సలేంద్ర రమ. మామిండ్ల కవిత. జలగం మమత. దాసరి అనూష. ఎలుమకంటి స్వప్న. వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**వరంగల్ ప్రతినిధి, జూన్ 6 (జనం సాక్షి)**మహిళలు ఆర్థికంగా బలోపేతమై కోటీశ్వరులుగా ఎదగడానికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తూ వారి అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం అని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మహ్మదాపురం, మగ్రిపల్లి, మల్లంపల్లి, గుడిమహేశ్వరం గ్రామాల్లో గ్రామ ఐక్య మహిళా సంఘాల భవనాలు, మల్లంపల్లిలో ఎస్సీ కమ్యూనిటీ హాల్, మగ్రిపల్లిలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు ఆయన భూమిపూజ చేశారు. అనంతరం 99వ రోజు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి మహిళా సంఘం కోట్ల రూపాయల వ్యాపారాలు నిర్వహించే స్థాయికి ఎదగాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో నిత్యావసర వస్తువులు కలుషితమై ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లోనే సేంద్రీయ పద్ధతుల్లో పంటలు



పండిస్తూ, పాడి పరిశ్రమను అభివృద్ధి చేయడం ద్వారా ఆరోగ్యం, ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని, తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రాంరెడ్డి, తహసీల్దార్ ముస్కు సమ్మక్క, ఎంపీడీఓ లెక్కల అరుంధతి, సర్పంచులు బూర రాధిక హేమచందర్, డ్యాగం సుజాత సుధాకర్, గోగుల శ్రీనివాస్ రెడ్డి, కూరతోట స్వప్న సురేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలి



**చిట్యాల, జూన్ 06( జనం సాక్షి):**99రోజుల కార్యక్ర మంలో భాగంగా శనివారం మండల ంలో ఏలేటి రామ య్య పల్లి, నవాబు పేట, చింతకుంట రామయ్య పల్లి, కైలాపూర్ ,రామచంద్రపురం, బావు సింగ్ పల్లి, కొత్తపేట గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచుల, ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామసభల్లో మండల అధికారులు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి, ప్రజలు సహకరించాలని కోరారు. వర్షాకాలంలో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో జయశ్రీ ,తాసిల్దార్ వసంత్ కుమార్ , సీఐ మల్లేష్ ,ఎస్సై పోచంపల్లి సతీష్, ఈశ్వరయ్య, హేమ, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఓ రామకృష్ణ, సర్పంచులు కొడారి అశోక్, పర్లపల్లి రవి, మటిక సుజాత కొడారి ఓదేలు, గాజే హేమ ఎర్రబెల్లి రాజేశ్వరరావు ఉమ్మన బోయిన పద్మ, వ్యవసాయ, విద్యుత్తు, పోలీస్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## గూడూరు మండలంలో పకడ్బందీగా పోలీసుల విస్తృత నాకా బందీ తనిఖీలు

- **గూడూరు సీఐ వర్స వినయ్ కుమార్**

**గూడూరు,జూన్06(జనంసాక్షి) :** గూడూరు మండలాన్ని గంజాయి రహిత మండలంగా తీర్చిదిద్దే లక్ష్యంతో నాకా బందీ తనిఖీలు నిర్వహిస్తున్నామని గూడూరు సిఐ వర్స వినయ్ కుమార్ తెలిపారు. మహబూ బాబాద్ జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు,గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వర్స వినయ్ కుమార్ ఆధ్వర్యంలో గూడూరు మండల పరిధిలో ప్రత్యేక నాకాబందీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ ,గంగారం ఎస్ఐలతో పాటు గూడూరు సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు. నాకాబందీ సందర్భంగా ప్రధాన రహదారులు,గ్రామాల కూడళ్లు మరియు సరిహద్దు ప్రాంతాల్లో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా గంజాయి రవాణా,గంజాయి విక్రయాలు,గంజాయి సేవించే వ్యక్తులను గుర్తించి వారిపై



చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక దృష్టి సారించామని, అలాగే ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు కూడా తనిఖీలు నిర్వహించామని, .గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని, ప్రజలు ఇటువంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. గంజాయి విక్రయాలు, రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసు అధికారులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గూడూరు మండలాన్ని పూర్తిగా గంజాయి రహిత మండలంగా మార్చేందుకు పోలీసు శాఖ నిరంతరం ప్రత్యేక చర్యలు కొనసాగిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ



**మహదేవపూర్ :జూన్ 6( జనంసాక్షి).** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా ముగింపు గ్రామ సభను బొమ్మపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చీర్ల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సభలో సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, సంబంధిత అధికారులు మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధి గణ వ్యర్థాల నిర్వహణ ఎస్ డబ్ల్యూ ఎం, జల సంరక్షణ, ఓటర్ లిస్ట్ సవరణ, ఎస్ ఐ ఆర్ పారిశుధ్యం ఇతర అభివృద్ధి కార్య క్రమాలపై విస్తృతంగా చర్చించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రనాథ్, తాసిల్దార్. వ్యవసాయ శాఖ ఏ డి ఏ , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఏ ఈ ఓ ధర్మేందర్. ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలే రైతులకు అందించాలి

**మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**ములుగు ప్రతినిధి, జూన్ 06(జనంసాక్షి) :** నాణ్యమైన విత్తనాలే రైతులకు అందించాలని, విత్తనాల నాణ్యతపై రాజీ పడే ప్రసక్తే లేదని, రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, రైతులను నష్టాలకు కారణమయ్యే వారిపై కఠిన చర్యలు తప్పవని, ఎరువులు, విత్తనాల సరఫరాలో పారదర్శకత పాటిస్తూ, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులను సరఫరా చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనములు, ఎరువులు, పురుగు మందుల డీలర్ల శిక్షణ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని విత్తన కంపెనీలు, డీలర్లు, ఆర్గనైజర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రైతులకు విక్రయించే విత్తనాల నాణ్యతపై ఎలాంటి రాజీ పడకూడదని, ప్రతి



లావాదేవీకి సంబంధించి పూర్తి వివరాలతో పారదర్శక ఒప్పందాలు ఉండాలని తెలిపారు. గతంలో కల్తీ విత్తనాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయిన ఘటనలు జిల్లాలో చోటుచేసుకున్నాయని గుర్తు చేస్తూ, అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా కంపెనీ యాజమాన్యాలు, డీలర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. రైతుల నష్టాలకు కారణమయ్యే నాసిరకం, నకిలీ విత్తనాల విక్రయాన్ని ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. విత్తనాల చట్టం ప్రకారం అన్ని నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, వ్యవసాయ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. విత్తన కంపెనీలు జిల్లాలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా స్థానిక స్థాయిలో నియామకాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని, వారి జీవితాలతో ముడిపడిన వ్యవసాయ రంగంలో నిర్లక్ష్యానికి తావులేదని పేర్కొన్నారు. రైతులకు నష్టం కలిగించే చర్యలు చివరికి సమాజానికే నష్టాన్ని కలిగిస్తాయని, అందరూ నైతిక బాధ్యతతో వ్యవహరించి రైతుల విశ్వాసాన్ని నిలబెట్టాలని పిలుపునిచ్చారు. రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ విధానాలు, తాత్కాలిక నమోదు వంటి సౌకర్యాలపై విస్తృత అవగాహన కల్పించాలని, గ్రామస్థాయిలో రైతులకు పూర్తి సమాచారం చేరేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో కొన్ని ప్రాంతాల్లో ఎరువుల కొనుగోళ్ల విషయంలో అపోహలు, అనవసర నిల్వలు ఏర్పడిన నేపథ్యంలో ఈసారి ముందస్తు ప్రణాళికతో అవసరాలను అంచనా వేసి సరఫరా వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి., సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, పంచాయతీ రాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, సంబంధిత అధికారులు, డీలర్లు, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి

సంబంధించిన సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తున్నామని చెప్పారు. ప్రజా దర్బార్ ద్వారా అందిన దరఖాస్తులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు, పెన్షన్లు మంజూరు చేస్తున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లాలనే ఉద్దేశంతో మండల స్థాయిలో ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఐటిడిఏ పరిధిలో పరిష్కరించగల సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఐటిడిఏ ఆధ్వర్యంలో పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బ్యూటీషియన్, డేటా ఎంట్రీ ఆపరేటర్, స్టిచింగ్ అండ్ ఎంబ్రాయిడరీ వంటి కోర్సుల్లో శిక్షణ అందిస్తున్నామని, ఏటూరునాగారం, జాకారం, వరంగల్‌లోని యూత్ ట్రైనింగ్ సెంటర్లలో శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయని వివరించారు. శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కల్పించడంతో పాటు శిక్షణ అనంతరం పరిశ్రమలు, ప్రైవేట్ సంస్థలతో అనుసంధానం కల్పించి ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తున్నామని తెలిపారు. గిరిజన యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జీ, సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, మండల తహసీల్దార్, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

**నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిరా**

**స్టేషన్ ఘన్పూర్, జూన్ 06 ( జనం సాక్షి )** : మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సింగపురం ఇందిరా అన్నారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో ఇటీవల మరణించి న చింత గట్టయ్య, తాటికొండ వరలక్ష్మి కుటుంబా లకు శనివారం కార్యకర్తలతో బియ్యాన్ని అందజే శారు.మృతుల కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశా రు.బాధిత కుటుంబాలకు ఏకష్టం వచ్చినా తాము అండగాఉంటామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమం లో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సింగపురం నాగయ్య ,మాజీ ఉపసర్పంచ్ సింగపురం వెంకట య్య ,బైరపాక వినోద్ ,గాదె రాజు ,సింగపురం ప్రతిష్ , చింత కిషన్, చింత లింగయ్య, చింత ఎల్ల య్య,చింత రీటీ, చింత గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమంలో 10% లక్ష్యాన్ని మించి నమోదు పెంచాలి

విద్యార్థుల అభ్యాస నైపుణ్యాల పెంపు వంటి డిజిటల్ విద్యా వనరులను సమర్థవంతంగా వినియోగించి, ప్రతి విద్యార్థికి వాటి ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని సూచించారు. అలాగే సమ్మిళిత విద్య కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. భవిత కేంద్రాలను బలోపేతం చేసి, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల నమోదును పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అటువంటి విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల సౌకర్యాలు, విద్యా సహాయాలు, సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.భవిత కేంద్రాల ద్వారా అందిస్తున్న ఫిజియోథెరపీ సేవలు, ప్రత్యేక శిక్షణ, పునరావాస సేవల గురించి ప్రజలకు, తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సేవలను మరింత మంది విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంపులో వినూత్న పద్ధతులు అవలంబించి, విశేష ఫలితాలు సాధించిన కొందరు విద్యాధికారులకు ప్రభుత్వం విదేశీ పర్యటన అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉన్న పాఠశాలలను గుర్తించి, బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల నమోదు చేపట్టి వాటిని తిరిగి పునరుద్ధరించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.బడిబాట కార్యక్రమంలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారులు డిగ్రీ కాలేజ్ లెక్చరర్స్ కలిసి బడిబాట కార్యక్రమం లో కలిసి నిర్వహించాలని, ప్రభుత్వం పాఠశాలల్లో ఉత్తీర్ణత పొందిన ప్రతి విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో అడ్మిషన్స్ తీసుకునేలా తల్లిదండ్రులకు పిల్లలకు అవేర్నెస్ కల్పించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.అదే విధంగా జూనియర్ కాలేజీ లలో ఉత్తీర్ణత పొందిన స్టూడెంట్స్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలలో అడ్మిషన్ తీసుకునేలా అవేర్నెస్ తీసుకురావాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రైవేట్ కాలేజీల కు ధీటు గా మౌలిక సదుపాయాలతో పాటు టాయిలెట్స్ విద్యార్థులకు సరిపడినన్ని టాయిలెట్స్ ఉండేలా చూడాలని,వారు పేర్కొన్నారు.శానిటరి సోక్ పిట్ ఏర్పాట్లు చేయాలని, నాలుగు రకాల బీన్స్ ఏర్పాటు చేసి పిల్లలకు రానున్న వర్ష కాలంలో ఫ్రైడే డ్రై డే ను నిర్వహించాలి, కమ్యూనికేబుల్ డెసిజెస్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వై.వి. గణేష్, ఐఏఎస్, జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, ఏఎంఓ సుజన్ తేజ, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి డా. కె. శ్రీనివాస్, డీఐఈఓ శ్రీధర్ సుమన్, డిగ్రీ కళాశాలల నోడల్ అధికారి డా. నవీన్, మండల విద్యాధికారులు , స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈవీఎంల గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



**హనుమకొండ ప్రతినిధి, జూన్ 6 (జనం సాక్షి)** :హనుమకొండ సుబేదారిలోని రెడ్‌క్రాస్ భవనం వెనుక ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు , వివిప్యాట్‌లు భద్రపరిచిన గోదామును జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి శనివారం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు.భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఈ పరిశీలన చేపట్టారు. గోదాములో పటిష్ట భద్రత నడుమ భద్రపరిచిన ఈవీఎంలు, వివిప్యాట్‌లు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, ఎన్నికల సామగ్రి నిల్వ ఉంచిన గదులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా చర్యల్లో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, గోదాం భద్రతా వ్యవస్థలను సమీక్షించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి సంతకాలు చేశారు. ఈ తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి,గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి. శ్రీనివాసరావు, రావు అమరేందర్ రెడ్డి, కుసుమ శ్యాంసుందర్, నాగబెల్లి రజనీకాంత్, సయ్యద్ ఫైజుల్లా, మణి, లక్ష్మణ్, ఎం.డి. నేహాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల గోదామును తనిఖీచేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

**మహబూబాబాద్ బ్యూరో, జూన్ 6(జనం సాక్షి):** కురవి రోడ్ కలెక్టరేట్ దగ్గరలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు (ఈవీఎంలు), వివిప్యాట్‌లు భద్రపరిచిన గోదామును జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ శనివారం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఈ పరిశీలన చేపట్టారు. గోదాములో పటిష్ట భద్రత నడుమ భద్రపరిచిన ఈవీఎంలు, వివిప్యాట్‌లు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, ఎన్నికల



సామగ్రి నిల్వ ఉంచిన గదులను కలెక్టర్ క్షుణ్ణంగా

పరిశీలించారు. భద్రతా చర్యల్లో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, గోదాం భద్రతా వ్యవస్థలను సమీక్షించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి సంతకాలు చేశారు. ఈ తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పవన్ కుమార్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మార్నేని వెంకన్న, నీరుటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే హానికర ప్రభావాలపై ప్రజల్లో అవగాహన

● తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నోడల్ అధికారి వి అరుణాదేవి




ములుగు ప్రతినిధి, జూన్ 06(జనంసాక్షి) : 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నోడల్ అధికారి వి అరుణా దేవి, ములుగు జిల్లా, ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్‌తో సమన్వయంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే హానికర ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి మరియు సూప్ లకు ప్రత్యామ్నాయంగా సహజ ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించడానికి 6 జూన్ నాడు ములుగు జిల్లాలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ములుగు జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ ప్రసన్ కుమార్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఉదయశ్రీ, ములుగు జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రోగ్రామ్ ఆఫీసర్ మహ్మద్ రఫీద్దీన్, పీఎంశ్రీ జూనియర్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చురుకుగా పాల్గొన్నారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్, ములుగు జిల్లాకు చెందిన సుమారు 50 మంది సభ్యులతో ర్యాలీ నిర్వహించబడింది. ర్యాలీ ములుగు బస్టాండ్ మరియు కలెక్టరేట్ మీదుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు వివిధ ప్రజా ప్రదేశాల గుండా సాగింది. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వ్యర్థాలపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు.

## పశు వైద్యాధికారుల సాధారణ బదిలీలు



నెరడిగొండ, జూన్ 6 (జనంసాక్షి) : సాధారణ బదిలీ లలో భాగంగా ఇచ్చోడ మండల ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో పనిచే స్తున్న వెటర్నరీ అసిస్టెంట్ సంధ్యను నేరడిగొండ మండల ప్రాథమిక పశు వైద్య కేంద్రానికి బదిలీపై వచ్చారు.అదే విధంగా అక్కడే పని చేస్తున్నా డాక్టర్ గోవింద్ నాయక్ ను నేరడిగొండ మండలంలోని వాంకిడి ప్రాథమిక పశు వైద్య కేంద్రానికి కేటాయించడం జరిగింది.ఇక్కడ పని చేసిన పశు వైద్యాధికారి డాక్టర్ సుశీల్ ను సోనాల మండల కేంద్రంలోని ప్రాథమిక పశు వైద్య కేంద్రానికి బదిలీ పై వెళ్ళారు.అలాగే మామడ మండలంలోని తాంద్ర సబ్ సెంటర్లో లైవ్ స్టాక్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న చంద్రశేఖర్ వాంకిడి ప్రాథమిక పశు వైద్య కేంద్రానికి బదిలీపై రావడం జరిగింది.ఇక్కడ పని చేస్తున్న అరుణ్ లైవ్ స్టాక్ అసిస్టెంట్ అదిలాబాద్ కేంద్రానికి బదిలీ అయ్యారనిపశువైద్యాధికారి డాక్టర్ రాథోడ్ జీవన్, డాక్టర్ గోవింద్ నాయక్ లు పేర్కొన్నారు.

## బంజారా గిరిజనుల హక్కులు, గుర్తింపు కావాలి

**ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కొర్ర రాజేందర్ నాయక్**



జనగామ, జూన్ 6(జనంసాక్షి): జనగామ జిల్లా కేంద్రంలో బంజారా గిరిజన సమాజానికి తగిన గుర్తింపు లేకపోవడం అత్యంత బాధాకరమని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కొర్ర రాజేందర్ నాయక్ అన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు జరిగిన ప్రతి ఉద్యమంలో బంజారా గిరిజనుల పాత్ర ఎంతో గొప్పదని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటం నుండి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వరకు, జనగామ జిల్లా సాధన ఉద్యమం నుండి గిరిజన హక్కుల పరిరక్షణ కోసం జరిగిన పోరాటాల వరకు ప్రతి ఉద్యమంలోనూ బంజారా గిరిజనులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. రాష్ట్రం కోసం ప్రాణత్యాగాలు చేసిన బంజారా యువత త్యాగాలను ఎవరూ మరవకూడదన్నారు. ఇంతటి చరిత్ర, త్యాగాలు, పోరాటాలు ఉన్న బంజారా సమాజానికి జనగామ జిల్లా కేంద్రంలో ఇప్పటికీ సరైన గుర్తింపు లేకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.

## ఆటో యూనియన్ నుండి భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కార్మిక సంఘంలో భారీగా చేరికలు



తాండూర్, జూన్ 06( జనం సాక్షి) : తాండూర్ మండల్ ఆటో యూనియన్ నుంచి భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారన్న మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహమ్మద్ హబీబ్ పాషా ఆటో కార్మికుల కోసం అనునిత్యం చేస్తున్న పోరాటాలను పరిగణలోకి తీసుకొని తాండూర్ మండల ఆటో యూనియన్ నుంచి భారీగా చేరికలు జరుగుతున్నాయి భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా రత్నం శ్రీనివాసులు మరియు బి ఆర్ టి యు మండల సలహాదారునిగా బండి చందు అచలాపూర్ ఆటో కార్మికుని నియమించడం జరిగింది సోషల్ మండల మీడియా ఇన్చార్జిగా శ్రీకాంత్ అచలాపూర్ అడ్డా ఆటో కార్మికుడు పోశం అచలాపుర ఆటో కార్మికుని ప్రచార కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా హబీబ్ పాష మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు నామీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బి ఆర్ టి యు లో చేరిన కార్మికులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ అనునిత్యం ఆటో కార్మికుల కోసం పోరాటం చేస్తూ సంక్షేమ కూడా ఏర్పాటు అయ్యేవరకు అవసరమైతే ఆమరణ ఆమరణ నిరాహార దీక్షలు చేసైన మన హక్కులు సాధన కోసం ఐకమత్యంగా పోరాడి హక్కులు సాధిద్దామని దిశా నిర్దేశాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో రత్నం శ్రీనివాస్ బండి చందు శ్రీకాంత్ పోశం తిర్యానీ ఆటో కార్మికులు లింగమూర్తి సాగర్ రేచిని ఆటో కార్మికులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల కోర్సుల్లో ప్రవేశాల కోసం ఆన్లైన్లో అడ్మిషన్లు చేసుకోవాలి

**డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్**



మహదేవపూర్, జూన్ 6 (జనంసాక్షి) : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కోసం 2026 – 27 విద్యా సంవత్సరానికి గాను దోస్త్ ఆన్లైన్ అడ్మిషన్లు చేసుకొనుటకు డిగ్రీ కోర్సుల్లో మూడో విడత కొనసాగుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ తమ ప్రకటనలో తెలిపిన వివరాలు.ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు డిగ్రీ కళాశాలలో బిఏ, బీకాం, (కంప్యూటర్ అప్లికేషన్) బి ఎస్ సి, బి జెడ్ సి, బి .ఎస్ సి (ఎం పి సి ఎస్).( కోర్సులు) అందుబాటులో ఉన్నాయని మహదేవపూర్, పలిమెల, కాటారం ,మహాముత్తారం, మలహర్రావు, తదితర మండలాలకు చెందిన విద్యార్థులు దోస్త్ ఆన్ లైన్ అడ్మిషన్లు మూడో విడతకు దరఖాస్తులు చేసుకునేందుకు ఈనెల 15 చివరి తేదీ లోపు చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ తెలిపారు.

## పరకాల - సాధనపల్లి బస్సు సర్వీసు ప్రారంభించిన ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్



శాయంపేట, జూన్ 6( జనం సాక్షి) : పరకాల డిపోకు చెందిన ఆర్.టి.సి బస్సును ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శాయంపేట మండల కేంద్రంలో ప్రారంభించారు.పరకాల నుండి సాధనపల్లి వయా మందారిపేట,శాయంపేట,ప్రగతి సింగారం,నూర్జహాన్ పల్లి,కాట్రపల్లి మీదుగా నడిచే కొత్త బస్సు సర్వీసును డిపో మేనేజర్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.మందారిపేట,శాయంపేట, ప్రగతి సింగారం,నూర్జహాన్ పల్లి, కాట్రపల్లి,సాధనపల్లి గ్రామాల ప్రజలు చాలా కాలంగా బస్సు సౌకర్యం కోసం ఎదురుచూస్తున్నారని,వారి విజ్ఞప్తి మేరకు ఈ బస్సు సర్వీసును అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉమా–రవిపాల్ , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, మారేపల్లి బుజ్జన్న, చిందం రవి, చల్ల చక్రపాణి,ఆర్.టి.సి అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు , స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బీరన్న ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం

**బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎలుక రామచందర్**



తాండూర్, జూన్ 06 (జనంసాక్షి) : తాండూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో కురుమవాడ సమీపంలో నిర్మిస్తున్న బీరన్న దేవుడి గుడికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎలుక రామచందర్ శనివారం ఆర్థిక సాయం అందించారు. కురుమవాడ సమీపంలో పెద్ద ఎత్తున ఆలయ నిర్మాణ పనులు చేపడుతుండడంతో కురుమ కులస్తుల సభ్యులందరూ కలిసి దాతల సహకారం కోరుతూ ఆలయ నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నారు. ఈ క్రమంలో ఎలుక రామచందర్ ను కొత్తపల్లి గ్రామస్తులు సంప్రదించగా అడిగిన వెంటనే ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గ్రామస్తులు ఎలుక రామచందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ కమిటీ సభ్యులకు సిమెంటు బస్తాలతో పాటు కొంత నగదును ఆయన అందజేశారు. రాబోయే బీరన్న పండుగలోపు ఆలయ నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు కురుమ కులస్థులు దాతల సహకారంతో పనులను వేగవంతం చేస్తున్నారు.

## జీఎంకు విశ్రాంత కార్మికుల సన్మానం



రెబ్బెన,జూన్ 06 (జనంసాక్షి) : సింగరేణి బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన రమేష్‌కు విశ్రాంత సింగరేణి కార్మికులు ఘన స్వాగతం పలికారు. సింగరేణి వాలంటరీ రిటైర్మెంట్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోలేటి జనరల్ మేనేజర్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను శాలువాతో సత్కరించి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ, కార్మిక సంక్షేమం, సంస్థ అభివృద్ధికి జనరల్ మేనేజర్ కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బూడిది గోపాలకృష్ణ, ఉపాధ్యక్షుడు గుర్రపు గంగయ్య, ప్రధాన కార్యదర్శి బాసబోయిన రవీందర్, కోశాధికారి కే. యాదగిరి, కార్యవర్గ సభ్యులు నల్లగొండ సదాశివ్, దాసరి రాజేశ్వరరావు, ముద్దం సత్తయ్య, గంగిశెట్టి శ్రీనివాస్, చిలుకూరి బానయ్య, కామ్రాది మల్లేష్, సిహెచ్. మోహన్ గౌడ్, రామిల్ల లక్ష్మయ్య, గోళం పోశం తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల్లో తలెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**చైర్మన్ డా.జి.సంధ్యారాణి**



రామకృష్ణాపూర్, జూన్ 06 (జనంసాక్షి): క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11, 13 వ వార్డులలో తలెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ గోడిసెల సంధ్యారాణి–రాజారమేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం నిర్వహించిన వార్డు సభల్లో పలు సమస్యల పైన ప్రజలనుండి వినతిపత్రాలను ఛైర్మన్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పారదర్శకంగా అందేలా అధికారులు చొరవ చూపాలని పేర్కొన్నారు వార్డుల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని, అలాగే పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, పట్టణ ఎస్ఐ జాడి శ్రీధర్, వార్డు కౌన్సిలర్లు బొమ్మ భూమయ్య గౌడ్, జక్కుబోయిన మంజుల–కుమార్, సంబంధిత శాఖల అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.